AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir .No .32 /2023 /SP/TS** **Dated: 30-10-2023**

**అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారు తేది : 24-09-2023 నాడు తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులను ఉద్దేశించి ఆన్ లైన్ లో అందించిన సందేశ ముఖ్య అంశములు:**

- స్వామివారి దివ్య పాద పద్మములకు వినమ్రపూర్వక నమస్సులు సమర్పిస్తూ, ప్రియతమ భగవానుని దివ్య అనుగ్రహ ఆశీస్సులు మనందరిపై, ముఖ్యముగా తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల బాధ్యులపై, సభ్యులపై ప్రసరించాలని ప్రార్థిస్తున్నాను.
- తెలంగాణ రాష్ట్రం భగవానుని హృదయానికి ఎంతో సామీప్యమైన రాష్ట్రం.
- స్వామివారు సశరీరులై, అవతార పురుషుడిగా భువిపై నడయాడినప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని అందరిపై ఎంతో దయను కురిపించారు.
- భక్తుల ప్రతి అనుభవము భగవానుని ప్రసాదమే. అటువంటి అనేక చక్కటి అనుభవాలు కలిగిన భక్తులు తెలంగాణ రాష్ట్రంలో ఎందరో ఉన్నారు
- ఈ రోజుకు కూడా అట్టి అనుభవాలను, స్వామివారు ప్రసాదించిన అనుగ్రహమును భక్తులు గుర్తు చేసుకుంటున్నారని నా నమ్మకం. ఈ అనుభవములు, అనుగ్రహము మనల్ని మన లక్ష్యమైన ఐక్యత - పవిత్రత - దివ్యత (Unity - Purity - Divinity) వైపు నడిపిస్తుందని నేను భావిస్తున్నాను.

....2,

- తెలంగాణ భక్తులు ' జై బోలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీ కీ జై ' అని ఎలుగెత్తి జైకారం చేస్తున్నపుడు, ఆ దివ్య ప్రకంపనలు అందరినీ ఉత్తేజ పరచడం నేను గమనించాను.
- అయితే, స్వామివారిని ఆరాధించడం అంటే  వారి బోధలు నిత్య జీవితంలో ఆచరిస్తూ, మంచివైపు పరివర్తన తెచ్చుకోవడం ముఖ్యం. భగవానుని బోధలు ఆచరణలో పెట్టక, పరివర్తన లేక ' జై బోలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీ కీ జై ' అని ఎంత గట్టిగా అరచినా, అర్థం లేదు.
- అయితే, స్వామివారిని ఆరాధించడం అంటే  వారి బోధలు నిత్య జీవితంలో ఆచరిస్తూ, మంచివైపు పరివర్తన తెచ్చుకోవడం ముఖ్యం. భగవానుని బోధలు ఆచరణలో పెట్టక, పరివర్తన లేక ' జై బోలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీ కీ జై ' అని ఎంత గట్టిగా అరచినా, అర్థం లేదు.
- ఈ సందర్భంలో సాధారణంగా ఉన్న కొన్ని అపోహలు, అపార్థములు తొలగించడానికి ప్రయత్నిస్తాను. నేను స్వామి వారి పని చేస్తున్నాను, పైగా ఇతరుల కంటే చాలా చక్కగా చేస్తున్నాను అని కొద్దిమంది సభ్యులు భావిస్తున్నారు. ఇది చాలా పెద్ద పొరపాటు. ఎందువలన అనగా అన్ని కార్యక్రమాలకు స్వామివారే కర్త (Swami is the Doer). స్వామివారే కర్త అని గ్రహించుట సభ్యుల కర్తవ్యము.  కావున,నేనే చేస్తున్నాను, ఇతరుల కంటే మంచిగా చేస్తున్నాను అనుకోవడం అవివేకం.
- శ్రీ సత్యసాయి సేవా సంస్థలను మన ఆధ్యాత్మిక పురోగతికి ముఖ్య వేదికగా ఉపయోగించుకోవాలి.
- భగవానుని ప్రేమను మనం గ్రహించి,  మానవులపై, జంతువులపై అందరిపై ప్రసరింపచేయుటకు స్వామివారు ఇచ్చిన అవకాశములు సద్వినియోగం చేసుకోవాలి.
- భగవాన్ బాబావారి యందు విశ్వాసం ఉన్నదని భావించు వారి లక్ష్యం ఒక్కటే. ప్రతి రోజు, ప్రతి గంట, ప్రతి క్షణం తనని తాను మెరుగుపరచుకోవడం. స్వీయ ఆధ్యాత్మిక పురోగతికి సాధన చేయడం.
- స్వీయ పరివర్తన లక్ష్యంగా లేనప్పుడు , శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో చేరడం వృథా. మనల్ని మనం సంస్కరించుకోవాలి.  వేరే వారిని సంస్కరించడం స్వామివారి పని.
- శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో నేను చేస్తున్నాననే కర్తృత్వ భావన, ఇతరులను విమర్శించడం, ఇతరులను జడ్జ్ చేయడం చాలా పెద్ద దోషములు
- భగవానుడు మన అంతర్యామిగా గుర్తించి, అనుభవించుట, నిస్వార్థ సేవను శ్రీవారికి సమర్పించుట, మనం ఆచరిస్తూ, భగవానుని ప్రేమకు రూపంగా మారి ఇతరులకు ప్రేరణ అందించుట సభ్యుల ప్రధాన సాధన.
- సానుకూల దృక్పథం, కర్తవ్య పాలన, విశ్వాసముతో సాధకుడు ముందడుగు వేయాలి.

...3,

- సంస్థలో ప్రదర్శనలకు తావు లేదు. ఒకరికంటే మరొకరు నైపుణ్యవంతులని, తెలివి తేటలు కలవారని పోలిక లేదు, పోటీ కూడదు. ప్రతికూల వాతావరణానికి స్థానం లేదు. భగవానుని దివ్య ప్రకంపనల ఛాయలో కేవలం సానుకూల వాతావరణమే.
- ఖర్చుతో కూడిన పెద్ద పెద్ద కార్యక్రమములు చేయుటను  స్వామివారు ఎప్పుడూ ప్రోత్సహించలేదు.  మనం క్రితం సంవత్సరం నుండి మూలములవైపుకు పయనం ( Back to basics) కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అనగా ఎన్ని భజన మండలి లు, ఎన్ని బాల వికాస్ కేంద్రములు, ఎన్ని నారాయణ సేవలు , ఎన్ని భజన కేంద్రములు చేర్చగల్గి అందరికీ స్వామిప్రేమను పంచగలిగామన్నదే ముఖ్యం.
- మనం చేసే సేవా కార్యక్రమాలు, పనులు ఎంత గొప్పగా ఉన్నాయన్నది ప్రధానం కాదు, ఈ కార్యక్రమాల ద్వారా మనలో ఎంత పరివర్తన కలిగింది అన్నదే స్వామివారు చూస్తారు.
- మనం దయతో ఉంటూ, క్షమా గుణాన్ని పెంచుకొని, పరివర్తన చెంది, మన చుట్టూ సానుకూల తరంగాలు వ్యాప్తి చేసినపుడు, ఈ తరంగాల కాంతి వలయంలోకి వచ్చిన ప్రతివారూ పరివర్తన చెందుతారు. మనం చేయగలిగిన, చేయవలసిన గొప్ప సేవ, నిజమైన సేవ ఇదియే.
- మనం దయతో ఉంటూ, క్షమా గుణాన్ని పెంచుకొని, పరివర్తన చెంది, మన చుట్టూ సానుకూల తరంగాలు వ్యాప్తి చేసినపుడు, ఈ తరంగాల కాంతి వలయంలోకి వచ్చిన ప్రతివారూ పరివర్తన చెందుతారు. మనం చేయగలిగిన, చేయవలసిన గొప్ప సేవ, నిజమైన సేవ ఇదియే.

- స్వామివారి ప్రతిబింబాలుగా మనం మారాలని స్వామివారు ఆశిస్తున్నారు, కానీ వ్యతిరేక , ప్రతికూల భావములు ఉన్న వ్యక్తులుగా కాదు. వ్యతిరేక, ప్రతికూల భావములు ఉన్నవారు సంస్థలో బాధ్యులుగా కొనసాగుటకు అనర్హులు.
- సేవలలో పాల్గొంటున్నాం, రక్తదానములు చేస్తున్నాం, కానీ తోటివారి పట్ల దయ, ప్రేమ, కరుణ చూపించలేకపోయినప్పుడు ఇవన్నీ ఉపయోగం లేదు.
- నేను సంస్థలో ఉన్నది నా స్వార్థం కోసమా, నా అహంకారమును తృప్తి పరచడం కోసమా, వర్గములను ఏర్పరచడం కోసమా అని ప్రశ్నించుకొని, కేవలం స్వామివారిని ఆనందపరచడం కోసమే, వారి బోధలు ఆచరణలో పెట్టుటకు మాత్రమే సంస్థలో ఉన్నామని గుర్తుంచుకోవాలి. పరిపూర్ణ శరణాగతితోనే ఇది సాధ్యం.
- అత్యుత్తమ మానవ జన్మ లభించి, స్వామివారిని అవతార పురుషుని గా గుర్తించి కూడా శ్రీవారి చెప్పిన ప్రేమ మార్గంలో నడవకుండా, అహంకారాన్ని ప్రదర్శించడం చాలా దురదృష్టం.
- ఒక అఖిల భారత అధ్యక్షునిగా నేను ఎన్నో సంస్థాగత కార్యక్రమాలు చేసినా, అవన్నీ స్వామివారి అనుగ్రహం వల్లనే సాధ్యం. అయితే, నేను ఎదురుగా ఉన్నప్పుడు నాలో ఎంత దయా భావము, క్షమా గుణము, మృదు మధుర భాషణ, ఇతరులను విమర్శించకుండా ఉండడం లాంటి మంచి లక్షణాలు ఉన్నాయో స్వామివారు పరిశీలిస్తారు తప్ప, ఎన్ని ఎక్కువ కార్యక్రమాలు చేశామన్నది కాదు.

......4,

- ఎప్పుడైతే మనలో కర్తృత్వ భావన ఉంటుందో, అప్పుడన్నీ వ్యర్థం అయినట్టే. మానవ జన్మ పవిత్రత కోల్పోయినట్టే. భగవంతుని వద్ద ఉండి కూడా పరివర్తన చెందలేక పోతే, ఇక రక్షించేవారేవరు.
- స్వామివారి శత జయంతి వేడుకలు అత్యంత ద్విగుణీకృత ఉత్సాహంతో తెలంగాణ వ్యాప్తంగా భక్తి శ్రద్ధ లతో నిర్వహించుకుంటున్న ఈ తరుణంలో, ఇట్టి ముఖ్యమైన మౌలిక విషయాలపై పూర్తి అవగాహన పెంచుకోవడం అత్యవసరం.
- స్వామివారి దివ్య వైభవాన్ని ప్రతిబింబించేలా మన జీవితాలను మనందరం మలుచుకోవడమే, తెలంగాణ రాష్ట్రం స్వామివారికి సమర్పించే మంచి జన్మదిన కానుక అవుతుంది కానీ, పెద్ద పెద్ద కార్యక్రమాలు చేయడం కాదు.

- ఈ విధంగా స్వామివారి సందేశానికి అనుగుణంగా మేము మా జీవితాలను మలచుకొని, పరివర్తన చెందినామని తెలంగాణ నుండి ఒక లక్ష మంది అందరూ కలసి ఒక అందమైన పుష్ప గుచ్చమును స్వామివారి పాదముల చెంత సమర్పించ గలిగినప్పుడు, మన సాధనలో మనం ఉత్తీర్ణులైనట్టు.
- మహాజ్ఞాని కావచ్చు, వేదములను అభ్యసించి ఉండవచ్చు కానీ , సమితిలో భజనకు హాజరైనప్పుడు మనసును నిగ్రహించుకోగలిగి, దైవం పై దృష్టి నిలుపగలుగు తున్నాడా అన్నది ముఖ్యం.
- ఒక రాష్ట్ర అధ్యక్షులు అయిననూ, సేవ అవసరం ఉన్నప్పుడు, సేవ అవకాశమును సద్వినియోగం చేసుకొని చీపురుతో ఆ ప్రదేశమును శుభ్రం చేస్తూ, అహంకారమును తొలగించుకోవాలి. ఒక భజన గాయకుడు తన గాత్రంతో అందరినీ దైవోన్ముఖులుగా చేయాలి . అనగా ఉదయం నుండి రాత్రి వరకు మనం చేసే సాధన (ధ్యానము, సేవ, భజన...) యాంత్రికంగా కాక, మనలో పరివర్తన తీసుకురావాలి.
- సామూహిక సాధన ప్రాశస్త్యమును స్వామివారు ఎన్నోసార్లు వివరించారు. 100 మంది కలిసి ఓంకారం చేసినా, భజన చేసినా , సామూహిక సేవలు చేసినా అందులో ఒకరు శ్రద్ధగా చేసినా ఆ దివ్య ప్రకంపనల మంచి ఫలితం అందరికీ లభిస్తుంది.
- సేవలు చేయడం , స్వామివారికి సమర్పించడం మాత్రమే మన పని. ఎవరు పొగిడినారు, ఎవరు విమర్శించారు, ఎంత మందికి మేలు జరిగింది, నేను సేవలు చేసినపుడు అందరూ గమనించారా అన్న విషయాలను పట్టించుకోకూడదు. సేవలో ఆనందం పొందడం ప్రధానం.
- కొద్దిమంది తోటి సభ్యులు అహంకారాన్ని ప్రదర్శిస్తే, కర్తృత్వ భావంతో , ప్రతికూల భావముతో ఉంటే వారిని సన్మార్గంలో మార్చమని మనందరం స్వామివారిని ప్రార్థిద్దాం.
- సంస్థలో క్రమశిక్షణ ముఖ్యం. వ్యక్తులు, వారి హోదాలు ముఖ్యం కాదు. అందరం స్వామి వారికి సమర్పణ భావముతో, స్వామివారే కర్తగా భావిస్తూ అన్ని కార్యక్రమాలు చేసినపుడు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో అహంకారానికి, ఆడంబరానికి, అభిప్రాయ బేధములకు తావులేదు.

....5,

- అయ్యా! బాధ్యులుగా తమరి సమయం పూర్తి అయినది అని పెద్దలు చెప్పినపుడు, ఆ వార్తను సంతోషంగా స్వీకరించి సాధారణ సేవాదళ్ గా సేవలలో ఆనందంగా నిమగ్నమవ్వాలి.
- బాధ్యత పూర్తి అయిన తర్వాత అంతవరకు ఉన్న ప్రాధాన్యత ఉండదు. ఎంతవరకు పరివర్తన చెందాను, స్వామివారు నా పట్ల ఆనందంగా ఉన్నారా లేదా అన్నది ప్రధానం. అఖిల భారత అధ్యక్షుని లేక రాష్ట్ర అధ్యక్షుని మార్పు చేస్తే, సంస్థలో ఆ స్థానంలో వచ్చువారు ఇంకా చక్కగా , ఇంకా మేలైన పద్ధతిలో నిర్వహిస్తారని మనం గుర్తుంచుకోవాలి.
- అందరం సంస్థలో ఐక్యత కోసం మాత్రమే పాటుపడాలి. అనైక్యతను , అనైక్యతను ప్రోత్సహించే వారిని స్వామి వారు సమ్మతించరు.
- మనం వ్యక్తిగత సాధన చక్కగా కొనసాగించాలి. సంస్థాగతంగా సామూహిక సాధన ద్వారా వెలువడే సానుకూల ప్రకంపనల ద్వారా మనం లబ్ధి పొంది, తోటివారికి లబ్ధిని పంచాలి.
- అందరినీ గొప్పవాడుగా చూచినవాడే నిజమైన గొప్పవాడు. నీవు మంచివాడివి అయినప్పుడు, అందరిలో మంచిని చూడాలి.
- మనకు ప్రసాదించబడిన కాలమును, అవకాశమును సాధనలో సద్వినియోగం చేసుకొని, స్వామివారి అనుగ్రహానికి పాత్రులమయి, జీవిత లక్ష్యమును చేరుకొని జనం సార్థకం చేసుకుందాం. అట్టి సద్బుద్ధి ప్రసాదించాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

ప్రేమతో

సదా సాయి సేవలో

P. Venkat Rao

పి వెంకట్రావు